# ఆమె పేరు అమ్మ

## 1

ఇక భర్తతోడిదే లోకం—అనుకున్నది ఆ ఇల్లాలు ఆయన అసామాన్యవ్యక్తి—అని భావించింది ఆయనెప్పుడూ తప్పు చెయ్యడని నమ్మింది ఆప్తబంధువులు—ఆయన ఖర్చుల్ని గురించీ, అనాలోచిత వ్యవహారాలను గురించీ మొదట ముచ్చటించి, తరవాత హెచ్చరించినప్పుడు— పెడచెవిని పెట్టింది జానికమ్మకు భర్తతోడిదే లోకం—ఆనాటి వరకూ

నిండా నలభైయేళ్ళు నిండని భర్త, ముగ్గురు మగబిడ్డల్ని, తననూ అనాథల్ని చేసి చనిపోయినప్పుడుగాని ఆమెకు భర్త చేసిన సాహసకార్యాల సంగతి పూర్తిగా తెలియరాలేదు ఆమె ఏడ్చింది, ఏడ్చింది తానున్న కష్టదినాలకు వెరచి ఏడుస్తున్నదని అనుకొన్నారు-తెలిసినవాళ్ళు ఉన్నరోజుల్లో భర్తను అదుపులో పెట్టక, ముసురు దినాని కని యింత మల్లెవెనక వేయలేకపోతినని— ఏడుస్తున్నదని బంధువులనుకొన్నారు కాని-ఆమె ఏడుస్తున్నది భర్తకోసం అతని తోడిదే ఆమె లోకం

పదవరోజున — ఆమెజుట్టు తీసివేయించారు, ఆమె విధవరాలయింది మూడవవాడు—(రెండేళ్ళు నిండలేదు వాడికి—) యీ కొత్త అమ్మను చూసి జడుసుకొన్నాడు జ్వరంవచ్చింది ఆమె దుఃఖం భర్తనుంచి బిడ్డలమీదికి పోకటానికి ఆ చిట్టివాడి జ్వరమే కారణం మొదటిసారిగా— తన ముగ్గురుబిడ్డల చీకటి భవిష్యత్తును గురించి భయపడ్డది మొదటిసారిగా తనభర్త స్వార్జితమూ, పిత్రార్జితమూ అయిన ఆస్తిని ఎన్ని విధాల ముందాలోచనలేక తగులబెట్టాడో, పదిమందీ వ్యాఖ్యానిస్తుండగా శాంతంగా విన్నది ఆమెకన్నీ తెలిసివచ్చినవి ఉన్నయిల్లు తమదిగాదు పొలం, తోట అప్పులవాళ్ళ అధీనానికి పోతున్నవి ఇంట్లో బంగారుసొమ్ము బ్యాంకి తాకట్టులోవున్నది మిగిలివున్నదింకొ బోలెడంత అప్పు ఇక ఆమెభర్తనుగురించి ఏడుస్తూన్నపుడు ఆయన స్వార్థదృష్టినిగూడా అర్థంచేసుకొంటూ ఏడ్చింది.

జానికమ్మ అక్కగారువచ్చి అన్నది— "జానకీ—ఏడిస్తే చచ్చినవాళ్ళు తిరిగిరారుగదా గుండె రాయిచేసుకొని నీ బిడ్డల్ని చూసుకో ఆ సంతాన తవలో తీసుకెళ్ళాలేమోగాని, నీకే మాత్రం మాటి కొద్దీ మిగిల్చిపోయాడు పానకడితే యిది మనదే దీపాలవుతాయ్ నీ కష్టాలుతీర్చేది నీ మగబిడ్డలే జానకీ!" జానికమ్మకు ఆనాటి నుంచీ తనబిడ్డల తోడిదే లోకం

బిడ్డలకోసం ఆమె యమబాధలు అనుభవించింది "జానికమ్మా! నీకేం భయమమ్మా చూస్తూండగానే నీ బిడ్డలెక్కి వచ్చి ఆదుకుంటారు"—అని పొరుగువాళ్ళు ఆదరించే

************************

### మునిపల్లె రాజు

************************

వాళ్ళు తన భర్తనుండి సహాయంపొందిన బంధువులుకూడా, యీ కష్టాల్లో పిసరంత మాట సహాయానికిగూడా రాలేదు "ఎందుకేడుస్తావ్ జానికమ్మా మగబిడ్డల తల్లివి అదృష్టవంతురాలివి నీది. ఆ బిడ్డలు పెరిగితే నీకిక దిగులుంటుందా?" అని పిల్లలుగల పక్కయింటి తల్లి ఓదార్చేది ఆ పదిహేనేళ్ళు ఆమె లోకపు యీ నడింపుల్ని, క్రౌర్యాన్ని మరిచిపోయింది. ఆమెకు బిడ్డల తోడిదేలోకం . వేరొక చైతన్యంలేదు

వాళ్ళింటి ఎదుటి డాబాలో కొమట్లుంటారు వాళ్ళు కోమటిసుబ్బమ్మకొడుకు గురునాధం అప్పుడప్పుడు జానికమ్మ బిడ్డలతో వచ్చి రాని కబుర్లు చెప్పించేవాడు ఈ కోమట్లు పేదరికపు అష్టకష్టాలు అనుభవించి యిప్పుడిప్పుడే దిగులులేని మనుషులుగా తిరుగుతున్నారు జానికమ్మ బిడ్డల్ని పలకరించేందుకు-పురుషులమ్మ, పస్తులుండి, పేదపల్లెకి ఎక్కగల గురునాధానికి తలవంపులు కాలేదు

"పెద్దబ్బాయ్-నువ్వు చదువుకొని పెద్దాడివైతే ఏంచేస్తావ్, పెద్దబ్బాయ్!"

"కలెక్టరు" అని జంకులేకుండా పెద్దబ్బాయి సమాధానం చెప్పాడు.

"నువ్వో చిన్నబ్బాయ్!"

"పోలీస్. ఎల్లబుట్ట"

"అబ్బో-బాబో-జానకమ్మగారో! చిన్నబ్బాయిని జూస్తే నాకుభయమేస్తున్నదండీ."

కోమటి సుబ్బమ్మ వచ్చి—బుల్లివాడి చేతిలో మిఠాయి పెట్టి—"నువ్వేం చేస్తావో చెప్పరా" అంది. బుల్లివాడికి మాటలు రాక అమ్మ ఒళ్లో దూరాడు.

గురునాధం నవ్వుకొని ఆశీర్వదిస్తుంటూ అన్నాడు — "అమ్మగారూ, చూస్తూండండి నీ కొడుకులు ఎక్కిస్తే అబ్బ ఆస్తినంతా తిరిగి కొంటారో లేదో. అసాధ్యులుగారమ్మ ముగ్గురికి ముగ్గురూ!"

జానికమ్మ కళ్ళ నీళ్లు తుడుచుకొన్నది. బిడ్డలు లేనిలోకం ఆమెదిగాదు తన బిడ్డలే




# ★ ఆమె పేరు అమ్మ ★

తన వర్ణం. ఇంకో పదేళ్లు యీ కష్టాలు–అనుకుందామె.

## 2

పెద్దవాడు హైస్కూలు గట్టెక్కితే చిన్న కేశవులికి అష్టోత్తర నామపూజ చేయించుకొంటానని మొక్కుకొన్నది జానకమ్మ. వాడు ప్యాసయినాడు. కాని ఆమె చేతిలో చిల్లిగాని లేదు. ఏ అయ్యకడుపులోనో యింత దయపుట్టి పిల్లవాణ్ని కాలేజిలో చేర్పిస్తే సహస్రనామపూజ చేయించుకొంటానంది. మేనమామ వచ్చి–"పెద్దవాణ్ణి బియ్యేదాకా చదివించే బాధ్యత నాది అక్కయ్యా–"అన్నాడు. ఆమె చేతిలో ఎర్రని ఏగాని లేదు. అయితేనేం? చిన్న కేశవులికి కోపం రాలేదు. పిల్లవాడు కాలేజిలో చేరాడు. కోమటి సుబ్బమ్మ అన్నది–"కలెక్టరీ చేస్తాడమ్మా. బాలవాక్కు బ్రహ్మవాక్కు."

జానికమ్మ వెనక సంవత్సరాలు లెక్కించింది. ఆ లెక్కలో ఆమె తల నెరిసింది. ముడతలు పడి ముఖం కొలంబరువును కొలుస్తున్నట్లయింది. ముంజేతి చర్మం గూడా ముడతలు పడ్డది. ఇప్పుడామె నెలలు లెక్కిస్తున్నది. పెద్దవాడు బియ్యేలో వున్నాడు. రెండోవాడు వారాలు చేసుకొంటున్నా బాగా మార్కులు తెచ్చుకొని స్కూలు ఫైనలు దాకా నెట్టుకొచ్చాడు. మూడోవాడు తర్డుఫారం చదువుతున్నాడు. గొడ్రాళ్లు గాని తల్లులు, పిల్లలగన్న తల్లులు చల్లని వేళల "నీ కష్టాలు తీరుతై జానికమ్మా! నీ బిడ్డలు చెట్టంత వాళ్లవుతారు జానికమ్మా!" అని దీవించిన దీవెనల నామె మూట గట్టుకొన్నది. సంజవేళ దీపం పెడుతూ, తన బిడ్డలను దీవించిన తల్లులకు తండ్రులకు చేయెత్తి నమస్కారం చేయని దినం లేదు. చిన్న కేశవులికి పడ్డ బాకీలన్నీ పెద్దకొడుకు వుద్యోగంలోకి రాగానే తీరుస్తానని చెంపలు వేసుకొని క్షమాపణలు వేడుకోని దినంలేదు.

రెండుమూడువాళ్లు వరుసగా వస్తులున్న బాధ, తలనొప్పి వేధిస్తున్నా జానికమ్మ ఈ దైనందిన కార్యక్రమం మరిచిపోలేదు.

పెద్దకొడుకు పరీక్షలకు ముందు యింటికొచ్చినప్పుడు ఒక్క అణా సంపాదించి పెరుగుకొని వడ్డిస్తూ అడిగింది–

"నాన్నా, పరీక్ష బాగా వ్రాసి తల్లి కష్టాలు తీరుస్తావుగదూ? తమ్ముళ్ళను మర్చిపోవుగదూ నా తండ్రీ."

"అమ్మా, లోకంలో తల్లుల కన్నీళ్లు తుడవటానికేనమ్మా నే చదువుతున్నది. నా తమ్ములేగాదు. లోకంలో ఏ తమ్ముణ్నీ మర్చిపోనే అమ్మా."

జానికమ్మ కళ్ళనీళ్లు తుడుచుకొన్నది. పెద్దకొడుకు అంతగంభీరంగా ఆప్యాయంగా యిదివరకెప్పుడూ మాట్లాడి ఎరగడు. ఎప్పుడూ ముభావంగావుండే స్వభావం పెద్దవాడిది.

సెలవలయిపోయి పరీక్షలకని పెద్దవాడు తిరిగి కాలేజిలో చేరిన వారం పదిరోజులకు జానికమ్మ తమ్ముడు గుండె బాదుకుంటూ వచ్చాడు. "చూశావా జానికమ్మక్కా! నీ పెద్దకొడుకు నాకొంప ముంచేశాడు. చూశావా? నీ కొంప నా కొంప అందరి కొంపలు నిలువునా ముంచేశాడే జానికమ్మా!"

"ఏంజేశాడ్రా తమ్ముడూ?" అని ఆమె నిశ్చేష్టురాలైపోయింది.

"చేయాల్సిందే చేశాడు. దని అస్తమించని బ్రిటీషు తెల్ల దొరల రాజ్యంమీదే కత్తిగట్టాడే తల్లీ. యుద్ధంలో చేరొద్దని రిక్రూటింగు ఆఫీసుల్దగ్గిర రహస్యంగా ప్రచారం సాగించాట్ట – వీడి తెలివి మండ. పోలీసులు బేడీలు తగిలించి తీసికెళ్ళారే అక్కా! నా కూతుర్నిచ్చి యింకా వీణ్ణి వెలగబెడదామనుకొన్నా గదుటే."

ఆరాత్రి చాలా ప్రొద్దుబోయింతర్వాత ఎవరో యిద్దరు కుఱ్ఱవాళ్లు వచ్చారు. జానికమ్మను – ఆరోజున ఏ చల్లనితల్లీ పలకరించ సాహసించలేకపోయింది. ఒక్క మాటతో, ఒక్క వదంతో ఆమె గుండె ఆగిపోతుందేమోనన్నట్టుగా వుంది. కాని ఆ కుర్రవాళ్లు–పెద్దవాడితోటివాళ్లట–ఆమెను ఓదార్చారు. "ఎందుకమ్మా ఏడవటం? భారతమాత సుపుత్రుడమ్మా మీవాడు. ఆ ధైర్యం మాకుగూడా లేదమ్మా. తెల్లదొరతనం కుడమడితేగాని, తల్లులశోకం తీరదన్నాడమ్మా. మీరు గర్వపడాలి గాని అధైర్యం కూడదమ్మా."

"నాయనా! నాబిడ్డను చూడనిస్తారా?"

"లేదు! సబ్ జైల్లోనే వున్నాడింకా. మేజిస్ట్రేటు ముసలాయన. ఆయన్ని పట్టిపోదాం అమ్మా."

జానికమ్మ జైల్లో పెద్దకొడుకును చూసింది. అతని కళ్లల్లో అధైర్యం లేదు. అసంతృప్తి లేదు. పశ్చాత్తాపం లేదు. ఆ నిశ్చల విగ్రహాన్ని చూచి జానికమ్మ తన ఏడుపు మింగుకొన్నది.

"ఎందుకు చేశా తండ్రీ ఈ పిచ్చిపని? నీ తల్లి కడుపున కోత పెడతావా? నీమీద ఆశలు పెట్టుకొన్న అమ్మను, తమ్ముళ్లను అన్యాయం చేస్తావా?"

జానికమ్మ పెద్దకొడుకు సమాధానం చెప్పలేదు. జైలు కటకటాల్లో చేయిదూర్చి తల్లి భుజాన్ని తాకాడు. ఆమె కప్పుడు జ్ఞాపకమొచ్చినై–ఆరోజున కొడుకు చెప్పిన–మాటలు "అమ్మా. లోకంలో తల్లుల కన్నీళ్లు తుడవటానికేనమ్మా నా చదువు! లోకంలో ఏ తమ్ముడినీ మర్చిపోనే అమ్మా."

## 3

"పెద్దపిల్లవాడు అట్లా చేశాడని దిగులు పడిపోతావుటమ్మా. నీ రెండో కొడుకు చూడు—ఇంకో సంవత్సరంలో వుద్యోగం సంపాదించి కుటుంబపోషణ చేస్తాడో లేదో—" అని కారుణ్యమూర్తులైన తల్లులు జానికమ్మను ఓదార్చారు. కోమటి సుబ్బమ్మ వచ్చి—"జానికమ్మా – నీ రెండో కొడుకు తెలివిగలవాడు. కానీ డబ్బిస్తే దాచుకుంటాడేగాని ఖర్చుపెట్టడు. మీ యిల్లు బాగుచేసే కొడుకు" అన్నది. దయామయుల మాటలకు జానికమ్మ కళ్ళు అర్ద్రమైనా బదులు చెప్పేదిగాదు.

అప్పుడప్పుడు వార్తాపత్రికలు చదివినవాళ్లు—మీ పెద్దవాణ్ణి విడుదలచేశారనో, మళ్ళీ పట్టుకెళ్లారనో – జానికమ్మకు చెప్పేవారు. ఒకసారి ఒకబ్బాయి పేపరు తెచ్చి తన కొడుకు జైలునుంచి దొంగతనంగా దేశభక్తులకు వ్రాసిన జాబు చదివి వినిపించాడు. జానికమ్మ కళ్ళు అర్ద్రమైనాయ్.

రెండోవాడు స్కూలుఫైనలు చదువు పూర్తిచేశాడు. వెనకటి రోజుల్లో అయితే,



కుటుంబ నియంత్రణం
గర్భ నిరోధకానికి స్త్రీలు సేవింపదగిన ఔషధము
"స్పెక్ టేబ్లెట్స్" (రిజిస్టర్డ్) గర్భము రాకుండేందుకు తేలికగా నోటిలో వేసికొని మింగే మందని తెలుపుటకు మేము చాల సంతసించుచున్నాము.
12 రోజులు మందు పుచ్చుకొంటే గర్భధారణ కాకుండచేయును. ఇండియాలోను, విదేశాలలోను ఈమందు వాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రములను పంపియున్నారు
24మాత్రలగల పూర్తికోర్సుకు ప్యాకెట్టురు. 12/-లు వి పి పి అదనము. ప్రతిచోటా దొరకును.
సీను అండ్ కంపెనీ, 28, E. తాండవరాయ గ్రామణి వీధి, తండయారుపేట, మద్రాసు – 21.
Advt. Permitted under G. O. Ms. No. 1121, Health.

తమ్ముళ్ళిద్దరూ — "అమ్మా అన్నయ్య ఎందుకు పట్టుకెళ్ళారు? అన్నయ్య ఎప్పుడొస్తాడు?" అని ప్రశ్నలు కురిపించేవాళ్ళు. బజార్లో వాళ్ళు తిరుగుతున్నప్పుడు, అన్నయ్య పరాక్రమాలు ఎవరైనా పత్రికలు చదివి బిగ్గరగా మాట్లాడుకుంటుంటే, నిశ్శబ్దంగా విని వచ్చేవాళ్లు తల్లికిగూడా ఆ సంగతుల హెచ్చరిక చేసేవాళ్లు గాదు

మేనమామ — కాళ్ళరిగేట్లు తిరిగి తిరిగి-రెండోవాడికి వుద్యోగం యిప్పించాడు. ఏదో తెస్తున్నాడు కుటుంబం సాఫీ మారంలో జరిగిపోయేట్లుగావుంది మూడోవాడూ చదువుకుంటున్నాడు- చక్కగానే. రెండేళ్ళు తిరుగుతూండగా — "అమ్మా. వుద్యోగం చెయ్యలేనే"—అని ఆమె కాళ్ల దగ్గర కూలబడ్డాడు - కొడుకు.

భయంతో ఆమె కొడుకు కళ్ళ వంక చూచింది రాత్రిళ్లు పొద్దుపోయినా చెరువు పక్క సత్రం లోపలి వరండాలో సాధువులు, సన్యాసులతో కూచుని నిశ్శబ్దంగా యింటికొచ్చి రెండు మెతుకులు కొరికి నిద్రపోయినట్లుగా నటించే తన బిడ్డ సంగతి తల్లికి పూర్తిగా తెలుసు

"నాయనా, నువ్వు పెళ్లి చేసుకో ఒక యింటివాడివై తమ్ముణ్ణి వుద్ధరించాలి వుద్యోగం చెయ్యకపోతే ఎట్లా నాన్నా"

"నీకు తెలీదమ్మా నాకు దేనిమీదా యిష్టం లేదు"

ఈ సంభాషణ జరిగిన మూడో నెలలోనే రెండోవాడు అయిపులేకుండా వెళ్లాడు. ఆ తర్వాత పుకార్లు, కథలు, కట్టుకథలు చాలా బయలుదేరినై గురునాథం వచ్చి చెప్పాడు — బ్రహ్మగారి మఠంలో కనబడ్డాట్ట సన్యాసి బట్టల్లో కాయన చెప్పాడమ్మగారూ.


ఈ మాటు ఆమె కళ్లు అర్థంగూడా కాలేదు

"గురునాథం నా పెద్దకొడుకుని చూడాలి నాయనా వుత్తరం ముక్క వ్రాయిస్తావా?"

గురునాథం కేపట్లు చదివేవాళ్ళని పట్టి ఏదో చిరునామాకు జాబు వ్రాశాడు కాని అది ఎవరి కందిందీ తెలియలేదు సుబ్బమ్మకు ఇప్పుడు కళ్ళు చూపు పోతూ గా పోయింది కర్రపోటు వేసుకుంటూ వచ్చి-

"జానికమ్మా మీ కుటుంబంలో వున్నవాళ్లే ఇలా సన్యాసుల్లో కలవటం మీ పినమామగారో కాయన సాధుల్లో కలిసి పోయ్యారుగా అప్పటికి వయసుగూడా కాలేదుగా"

జానికమ్మ ఎవ్వరితో నూ విస్తారంగా మాట్లాడలేదు మూడో వాడికి, తన స్వంత తమ్ముడు చేస్తున్న సాహాయ్యంతో వండి పెట్టుకుంటూ చదివిస్తున్నది ఎంతో గారాబంగా పెరిగినా వాడు పరీక్షల్లో తప్పు





తిరుత్తనిలో కుమారస్వామి దేవాలయంలో 'ఆడికృత్తిక' ఉత్సవ సమయంలో సంతానార్థినులైన స్త్రీల ప్రాణాచారం

—ఫోటో విహ్వాజీ గిరిధర్.

లేదు అన్నిటిలోనూ ఫస్టుమార్కులే జానికమ్మ కష్టాలు తీర్చాలి-చిన్న బిడ్డే నమ్మ అన్నారు దయగల తల్లులు.

ఒకరోజున హఠాత్తుగా పెద్దకొడుకు వచ్చాడు, అతిగాడ్ని మాట్లాడానికి చుట్టు పక్కల గ్రామాల నాయకులు ప్రజలు చాలా మంది వచ్చారు ఆ దినమల్లా అతనికి తీరనే లేదు తల్లితో మాట్లాడే అవకాశమే లేదు చివరికి భోజనం కూడా అక్కడ తిననే లేదు జనం ఎట్లా ఎట్లా కొడుకన్నాడు: "అమ్మా ఏమిటిట్లా అయిపోతున్నావ్. తమ్ముడు పొరపాటు పనిచేశాడని నావు






## ఆమె పేరు అమ్మ

దేశం. బాలగంగాధర తిలక్ వ్రాసిన గీతా రహస్యం చదువమ్మా."

చిన్న కొడుకు ఏదో పెద్ద పరీక్షే పాసయినాడని అందరూ అన్నారు.

"నాయనా, నువ్వు వుద్యోగప్రయత్నం చెయ్యవేం బాబూ" అని తల్లి అడిగింది. అప్పటి కామెకు కొద్దిగా చూపు నష్టం; చెముడు; పళ్ళన్నీ వూడినవి. చిన్న కొడుకు సమాధానం చెప్పాడు – "ఈ వుద్యోగాలు కాదమ్మా, పేపర్లలో వ్రాసే పని, దానికి అయిదారేళ్ళు శ్రమపడాలి."

"అప్పటిదాకా నాయనా?"

నా పెను పొట్టనిండక పోతుందా! పత్రికలో పనంటే – అది నోమువంటిదమ్మా."

"మంచిది నాయనా."

### 4

ఐదేళ్ళు పట్నాల్లో నగరాల్లోవుండి పని నేర్చుకున్న మూడో కొడుకును, విదేశాల్లో ప్రత్యేక విలేఖరిగా పత్రికల వాళ్ళు పంపించనున్నారు. తల్లికి శుభవార్త తెలియజెప్పి పోదామని ఐదేళ్ల తర్వాత వచ్చాడు.

ఆమె అన్నది: "మంచిది నాయనా!" కాని ఆమె కొడుకు చేతుల్లోనే ఒరిగిపోయింది. గురునాథం వచ్చి-"ప్రాణం పోయింది"అని కొడుకుకు జ్ఞప్తిచేశాడు,

* * *

శవవహాన సమయానికి ముగ్గురు కొడుకులూ వున్నారు. ఉత్తరదేశంనుంచి పెద్ద కొడుకు, దక్షిణంలో ఏదో ఆశ్రమంనుంచి రెండోవాడు వచ్చి చేరారు. ఆమె శవాన్ని ముగ్గురు కొడుకులూ, తమ్ముడూ మోశారు. ఆమె శవం వెంట పదివేలమంది మనుషులు నడిచారు. శ్మశాన వాటిదగ్గర పెద్ద బహిరంగసభ జరిగింది.

"ఆమెకేమి? మహాయిల్లాలు. రత్నమాణిక్యాల్లాంటి ముగ్గురు బిడ్డల్ని కన్నది. జన్మం సార్థక జన్మ" అని దయగలవాళ్లందరూ, చల్లనివేళ అన్నారు. గురునాథం యింటి కొచ్చి మంచంలో వున్న తల్లితో చెప్పాడు: "అమ్మా జానికమ్మ చచ్చిపోయింది."

సుబ్బమ్మ అన్నది – "అమ్మ చచ్చిపోయిందీ?" ★